

ప్రజలంతా ట్రాఫిక్ నియమాలపై

## అవగాహన పెంచుకోవాలి


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 14 ఏప్రిల్ 2026 | ■ 12 పేజీలు


# సీఎంతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భేటీ

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

■ సమస్యలు ప్రస్తావించిన ఎమ్మెల్యే

■ అటవీ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రణాళిక

■ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

■ ఇందిరమ్మ ఇండ్లు,రోడ్డు,తాగునీటి సమస్య పరిష్కారానికి త్వరగతిన చర్యలు

■ ఖానాపూర్‌లో డిగ్రీ కళాశాలపర్పాటు ■ లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు అదుపునిధులు

■ ఖానాపూర్ మున్సిపాలిటీకి రూ.20 కోట్లు ■ ఏజెన్సీ గ్రామాలకు సోలార్ పంప్ సెట్లు

■ ముఖ్యమంత్రితో ప్రత్యేక భేటీలో సమస్యలు ప్రస్తావించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్

■ గిరిజన ప్రాంతాల ఎమ్మెల్యేల తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి



గిరిజన ప్రాంతాల్లో నేలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి సోమవారం హైదరాబాదులో గిరిజన ప్రాంతాల ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశమై పలు అంశాలను ప్రస్తావించారు. ఎమ్మెల్యేలు వివరించిన సమస్యలను విన్న సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సమావేశంటో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను ముఖ్యమంత్రికి వివరించారు. అటవీ గ్రామాల సమస్యలను వివరించిన వెడ్మ బొజ్జు పటేల్ ఏజెన్సీ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు,తాగునీరు రహదారుల కల్పనకు ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరారు. ఇదిలా ఉండగా ఖానాపూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని సీఎంను కోరారు. కడెం మండలం లక్ష్మీపూర్‌లో లిఫ్ట్ ఇరిగేషన్‌కు అధనపు మంజూరు చేయాలని కోరారు. ఏజెన్సీ గ్రామాలన్నింటికీ సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఐటీడీఏలను బలోపేతం చేసి సూక్ష్మ ప్రణాళికల ద్వార గిరిజన గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 20కోట్లు కేటాయించాలని కోరారు. కడెం,జన్నారం మండల కేంద్రాల్లో రోడ్ల విస్తరణకు నిధులు కేటాయించాలని కోరారు. ఖానాపూర్ నియోజకవర్గానికి అదనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీఎం ను కోరారు.రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో నేలకు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన ముఖ్యమంత్రి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. త్వరలోనే గిరిజన ప్రాంతాల శాసనసభ్యులతో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి తో ప్రత్యేక భేటీ నిర్వహించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని హామీ ఇచ్చారు శాసనసభలోని ఖాళీగా ఉన్న అసెంబ్లీ కమిటీలను కూడా త్వరలో భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు మురళి నాయక్,పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## మాజీ మావోయిస్టులకు ప్రభుత్వం భరోసా

■ లొంగిపోయిన సభ్యులకు ఇళ్ల స్థలాల పంపిణీ ■ మాజీలతోడిజిపి మాటా ముచ్చట

■ ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహణ ■ పునరావాస పథకాలపై చర్చ

■ వైద్య అవసరాలపై పూర్తి సహాయం అందిస్తామని డీజీపీ శివధర్ రెడ్డి హామీ

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

గతంలో మావోయిస్టు కార్యకలాపాలకు దూరమై జనజీవన స్రవంతిలో కలిసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం పునరావాస చర్యలను మరింత వేగవంతం చేస్తోంది. లొంగిపోయిన మాజీ సీపీఐ మావోయిస్టు సభ్యులకు ఇళ్ల స్థలాలను రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టలవాడలో పంపిణీ చేశారు. బోథ్ దళానికి చెందిన సుశీల ఏరూపక్క, కుంటాల/బోథ్ దళాలకు చెందిన కుమరం సక్కుబాయి వసంతక్కలకు లబ్ధి కల్పించారు.

## రిమ్స్‌లో రీల్స్ పిచ్చి

■ ఆపరేషన్ థియేటర్‌లలో

రోగుల వార్డుల్లో రీల్స్ చిత్రీకరణ

■ ఖరీదైన యంత్రాలపై

కూర్చొని రీల్స్ చేసిన మెడికోలు

■ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న

రిమ్స్ ఉన్నతాధికారులు..

వైద్యం అనేది ఒక పవిత్రమైన సేవ. ఆసుపత్రి ప్రాంగణం రీల్స్ చేయడానికి స్టేజీ కాదు, ప్రాణాలు పోసే దేవాలయం అని మెడికోలు గుర్తించాలి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





## నీతి అయోగ్ ద్వారా గ్రామాల అభివృద్ధి

■ నీతి ఆయోగ్ ప్రత్యేక అధికారి రంజిత్ కుమార్

■ కలెక్టర్ హరితతో కలసి అభివృద్ధి పనులు, ఆసుపత్రి సేవల పరిశీలించిన

తిర్యాణి మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సేవల అమలును పరిశీలించేందుకు సోమవారం జిల్లా కలెక్టర్ హరిత తో కలిసి నీతి ఆయోగ్ ప్రత్యేక అధికారి రంజిత్ కుమార్ తిర్యాణి మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పలు అంశాలపై ఆరా తీశారు. నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని వారు పరిశీలించారు. అక్కడి సౌకర్యాలు, పిల్లల హాజరు, పౌష్టికాహారం పంపిణీ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను అంగన్‌వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. నీతి ఆయోగ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, నాణ్యతపై అధికారులతో సమీక్షించారు.

# ఆడపిల్లలు ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని అలవర్చుకోవాలి

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలి
- ఆపరేషన్ జ్వాలా ముగింపు కార్యక్రమంలో కరాటే ప్రదర్శనచిచ్చిన బాలికలు
- ఖాకీ కిడ్స్ విద్యార్థులకు బ్యాచ్ అందజేత
- మైనర్ డ్రైవింగ్ చేయకుండా పర్యవేక్షించాలని తల్లిదండ్రులకు సూచన
- ట్రాఫిక్ నియమాలను బోధించేలా ట్రాఫిక్ పార్క్ ప్రారంభం




(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
సోమవారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విచ్చేసిన రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారి ఆపరేషన్ జ్వాలా ముగింపు మరియు ఖాకీ కిడ్స్, వాహనాలు నడిపిన మైనర్ లకు మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. మొదటగా జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం లో ఆడపిల్లలకు ధైర్యం, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు ప్రారంభించబడిన కార్యక్రమం "ఆపరేషన్ జ్వాలా". ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 135 పాఠశాలల్లో గల 10 వేల మంది విద్యార్థినీ మరియు ఆడపిల్లలకు కరాటే శిక్షణను అందించడం జరిగింది. ఎలాంటి కష్ట పరిస్థితుల్లోనైనా ఎదుర్కొనే విధంగా ధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఖాకీ కిడ్స్ పేరుతో ప్రారంభించమైనా కార్యక్రమాన్ని విద్యార్థులతో ట్రాఫిక్ నియమ నిబంధనలపై సైబర్ క్రైమ్ నేరాలను జరగకుండా అరికట్టేందుకు ఇప్పటివరకు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 190 పాఠశాలల్లో 15వేల మంది విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్య పరచడం జరిగింది. దీంతో జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను మరియు సైబర్ నేరాలను తగ్గించేందుకు జిల్లా పోలీస్ శాఖ చేస్తున్న వినూత్న ప్రయత్నం.

ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి మైనర్ డ్రైవింగ్ కౌన్సిలింగ్ "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా మైనర్ డ్రైవింగ్ చేసిన వారిని మరియు వారి తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడారు, మైనర్ డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలకు సరైన వయస్సు వచ్చేంతవరకు వాహనాలను ఇవ్వవద్దని సూచించారు. వయస్సు రాకముందే వాహనాల నడపడం వల్ల పిల్లలు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను సైతం ప్రమాదాలకు గురి చేసే అవకాశాలు ఉంటాయని ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్ డ్రైవింగ్ చేయనీయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది మైనర్ డ్రైవింగ్ చేసిన వారు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ట్రాఫిక్ పార్క్ ప్రారంభం**

విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమ నిబంధనలు నేర్చుకునేలా అణువుగా ఉండేందుకు జిల్లాలో మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేసిన ట్రాఫిక్ పార్కును రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారు ప్రారంభించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డుపై ప్రయాణించే సమయంలో చేయవలసిన విధులు, సూచిక బోర్డుల వివరణ, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై సవివరంగా వివరించే విధంగా పార్కును రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి అండ్ ఎల్ ఐజి గజరావ్ భూపాల్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ఆదివాసీలు ఉన్నత స్థానాలకు ఎదగాలి

- యువత ఉన్నత లక్ష్యాలను ఛేదించేందుకు అధునాతన లైబ్రరీ ప్రారంభం
- ఆదివాసీలతో మమేకమై సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర డిజిపి, పోలీసు అధికారులు.
- పోటీ పరీక్షలకు దీటుగా 350 పుస్తకాలతో లైబ్రరీ ప్రారంభం.
- ఆదివాసీలతో పోలీసు మీకోసం కార్యక్రమం
- ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి రోడ్డు ప్రమాదాలను నివారించాలి
- రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని గ్రామస్తుల తీర్మానం.

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
ఆదిలాబాద్ రూరల్ మండలం చించు ఘాట్ గ్రామం నందు ఆదివాసీలతో ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లా పోలీసు శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యంగా ఆదివాసి యువత ఉన్నత భవిష్యత్తును సాధించాలని, వారికి ప్రస్తుత సమాజంలో పోటీ పరీక్షలలో ఉన్నటువంటి పుస్తకాలతో అధునాతన లైబ్రరీని ప్రారంభించడం జరిగింది. మొదటగా సాంప్రదాయ డప్పు, వాయిద్యాల నడుమ రాష్ట్ర డిజిపి గారిని మరియు పోలీసు అధికారులను ఘన స్వాగతం పలికిన ఆదివాసీలు, కులదైవం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తదుపరి లైబ్రరీని ప్రారంభించిన రాష్ట్ర డిజిపి యువత అన్ని రకాల రంగాలలో అభివృద్ధి చెంది తమ గ్రామాలకు, జిల్లాకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ లైబ్రరీ నందు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న పోటీ పరీక్షలైన డీఎస్సీ, టిటిసి, ఎస్ ఎస్ బి, ఆర్ఆర్బి, గ్రూప్స్, జనరల్ నాలెడ్జ్, అకాడమీ పుస్తకాలను ఉంచడం జరిగింది. యువత ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు చేరాలని, ఉన్నత లక్ష్యాలను చేదించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా "పోలీసు మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించి పోలీసు శాఖ ఆదివాసీలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ ఉంటుందని హామీ ఇచ్చారు. సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొని ఆదివాసీలతో మమేకమయ్యారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు పోలీసుల మీకోసం కార్యక్రమంలో భాగంగా వారం రోజులపాటు నిర్వహించబడుతున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, బైక్ పై ప్రయాణించి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా వ్యవహరించాలని తెలిపారు. ఆదివాసీలకు ప్రత్యేకంగా హెల్మెట్లను పంపిణీ చేసి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలి అని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామస్తులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని, హెల్మెట్ లేనిదే వాహనాలు నడపమని, తీర్మానాన్ని చేసి తీర్మాన ప్రతిని రాష్ట్ర డిజిపి గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది, ఆదివాసి పెద్దలు, సార్ మేడిలు, జిల్లా మేడి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- ప్రమాదాలను నివారించాలి - ప్రాణ నష్టాన్ని తగ్గించాలి
- "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ 2.0" కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర డిజిపి
- జిల్లా వ్యాప్తంగా పథకంలో నమోదు చేసుకున్న 5000 ఆటోలు
- 500 ఆటో డ్రైవర్లతో సమావేశం
- తెలంగాణ రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఐపీఎస్



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను, ప్రమాదాలలో మరణాలను తగ్గించేందుకు రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఆలోచన మేరకు ప్రారంభమైన నూతన కార్యక్రమం "అరైవ్ అలైవ్" . ఇందులో భాగంగానే ఆదిలాబాద్ జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో రోడ్డు ప్రమాదాలపై, వారు చేసే నిర్లక్ష్యాలను, రోడ్డు భద్రత నియమాలను తెలియజేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ, ప్రమాదాలను అరికట్టడం, నివారించడం జరుగుతుంది. జిల్లాలో మొట్టమొదటిసారిగా ఆటో డ్రైవర్లకు "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమాన్ని గత సంవత్సరం ప్రారంభించగా, ఈరోజు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి చే "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ 2.0" అనే కార్యక్రమం ప్రారంభించబడింది. దీని ప్రధాన లక్ష్యం ప్రయాణికుల, ప్రజల ధన,మాన, ప్రాణాల రక్షణ, భద్రత. ఈ పథకంలో భాగంగా ఆటో డ్రైవర్ల కు, యజమానులకు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో, ఆటోలలో ముందు భాగంలో వెనుక భాగంలో క్యూఆర్ కోడ్, జిల్లాలో ఆటోకు కేటాయించిన ప్రత్యేక గుర్తింపు నంబర్ కనబడే విధంగా అతికించడం. రిజిస్ట్రేషన్ చేసుకున్న 350 రూపాయలతో ఒక లక్ష రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించడం, ఆటో లోపలి భాగంలో ప్రయాణికులకు ఆటో నడిపే వ్యక్తి పూర్తి వివరాలు, ఒక క్యూఆర్ కోడ్ కనపడే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. అత్యవసర సమయంలో మహిళలు, ప్రయాణికులు క్యూఆర్ కోడ్ ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చు. ప్రయాణికులను, మహిళలను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడం కోసం ఈ నూతన కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించడం జరిగింది. మొదటి విడతలో జిల్లాలో 3600 ఆటోలు నమోదు చేసుకోగా, రెండవ విడతలో 2000 వరకు ఆటోలు నమోదు చేసుకోవడం జరిగిందని, ఈరోజు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న 500 ఆటోలకు సంబంధిత గుర్తింపు పత్రాలను, స్టిక్కర్లను అందజేయడం జరిగింది. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తప్పకుండా ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించాలని తెలిపారు. యూనిఫామ్ వల్ల గుర్తింపు లభిస్తుంది తెలిపారు. ఆటో లలో అధిక మొత్తంలో ప్యాసింజర్లను ప్రయాణించకుండా పర్యవేక్షించాలి అన్నారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, వాహనాలను నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యంగా వారం రోజులపాటు "అరైవ్ అలైవ్" ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి అండ్ ఎల్ ఐజి గజరావ్ భూపాల్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి



**ఆదిలాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, అత్యంత ప్రాధాన్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆశతో కార్యాలయానికి వస్తారని, వారి అర్జీలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సునిశితంగా పరిశీలించి, శాఖల వారీగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యలకు వేగవంతమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. ఈ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 85 వినతులు అందినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వీటిలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, భూమికి సంబంధించిన సమస్యలపైనే అధికంగా వినతులు నమోదయ్యాయని వెల్లడించారు. అందిన అర్జీలను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 16న 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'

**- మండల స్థాయి సదస్సులు - జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఏప్రిల్ 16వ తేదీన నిర్వహించనున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సదస్సులను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ నిర్వహించి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సదస్సుల నిర్వహణ, వేసవిలో త్రాగునీటి సరఫరాపై కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల ఏప్రిల్ 16వ మండల సదస్సులలో ప్రజాప్రతినిధులందరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. సదస్సుల నిర్వహణలో భాగంగా పోషణ్ మాస్ స్టాల్స్‌తో పాటు గర్భిణీలకు సీమంతాల కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా, పంటల మార్పిడి, సాయిల్ హెల్త్ కార్డ్‌ల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గత పది రోజులుగా జిల్లాలో జరిగిన పారిశుధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, హెల్త్ వారోత్సవాల విజయాలను ఫోటోలతో కూడిన ఇన్ఫోగ్రాఫిక్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో వివరించాలని ఎంపీడీఓలను ఆదేశించారు. అలాగే, బాల్య వివాహ రహిత పంచాయతీలుగా తీర్మానం చేసిన గ్రామాలకు ప్రత్యేక గుర్తింపునివ్వాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథకు అంతరాయం కలిగితే ప్రత్యామ్నాయ వనరులను సిద్ధం చేయాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా ప్రజల నివాసాల వద్దకే నీటిని సరఫరా చేయాలని స్పష్టం చేశారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సుల్లో అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు, ఇతర ప్రభుత్వ లబ్ధిని పంపిణీ చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 8వ పోషణ పక్వాడ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ గూగుల్ మీట్, పోస్టర్ ఆవిష్కరణలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, జడ్పీ సీఈఓ రవి, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ రాజు, డిపిఓ రమేష్, మిషన్ భగీరథ ఈఈ చంద్రమోహన్, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, ఎంపీడీవో లు, తహసీల్దార్లు, సీడీపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా ఎక్సలెన్స్ అవార్డు-2026' ఆదిలాబాదు జిల్లా రవాణా శాఖ కైవసం

**- అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
రోడ్డు భద్రతపై ఆదిలాబాద్ జిల్లా యంత్రాంగం, రవాణా శాఖ చేపట్టిన వినూత్న ప్రచారానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. రవాణా రంగంలో విశేష కృషి చేసినందుకు గాను ఆదిలాబాద్ జిల్లాకు 2వ జాతీయ రోడ్డు భద్రతా ఎక్సలెన్స్ అవార్డు-2026' దక్కింది. బెంగళూరులో జరిగిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని జిల్లా రవాణా శాఖ అధికారులు అందుకున్నారు. క్షేత్రస్థాయిలో రవాణా నిబంధనల అమలుతో పాటు, ప్రజల మనసులను హత్తుకునేలా చేపట్టిన ఈ కార్యక్రమాల అమలుతో జాతీయ స్థాయి పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రవాణా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు దక్కిన ఈ గౌరవం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఇదే ఉత్సాహంతో జిల్లాలో రోడ్డు భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ఆయన సూచించారు. అనంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ ఏప్రిల్ 13 నుండి 18వ వరకు నిర్వహించే వారోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక కరపత్రాలు, స్టిక్కర్లు, బ్యానర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి రవీందర్ కుమార్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీనివాస్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కె. హరీంద్ర కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం, డిఎం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## గతంలో లొంగిపోయిన మాజీ నక్సలైట్లతో రాష్ట్ర డిజిపి మాటా ముచ్చట

**- ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహణ**
**- పునరావాస పథకాలపై చర్చ**
**- వైద్య అవసరాలపై పూర్తి సహాయం అందిస్తామని హామీ**

**(ప్రభాత సమాచారం, ప్రత్యే ప్రతినిధి)**
ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో గతంలో లొంగిపోయిన మాజీ నక్సలైట్ సభ్యులతో రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి సోమవారం ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లోసమావేశమయ్యారు ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ, హింస మార్గాన్ని విడిచిపెట్టి సమాజంలో కలిసిపోయిన మాజీ నక్సలైట్ సభ్యులు సాధారణ జీవితం గడుపుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. లొంగిపోయిన వారికి గృహ స్థలాలు, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సహాయం, విద్యా సదుపాయాలు వంటి పలు సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, వారికి ఎలాంటి వైద్య సదుపాయం అవసరమైనా పూర్తి సహాయం అందజేస్తామని డిజిపి హామీ ఇచ్చారు. లొంగిపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలు చేరవేసేందుకు పోలీసు శాఖ కృషి చేస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ నక్సలైట్ సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వ సహకారంతో స్థిరమైన జీవితం గడుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## జాతీయ కుటుంబ లాభ పథకం దరఖాస్తుల ఆహ్వానం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో జాతీయ కుటుంబ లాభ పథకం అమలును మరింత పటిష్టం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా అమలవుతున్న ఈ పథకం ద్వారా, పేద కుటుంబానికి చెందిన కుటుంబ యజమాని సహజంగా



లేదా ఇతర కారణాల వల్ల మరణించినట్లయితే, ఆ కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందించబడుతుంది అని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ సమీపంలోని మీ-సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకం అమలులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో దరఖాస్తులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పట్టణ ప్రాంతాల్లో దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షిస్తారని తెలిపారు. ఇప్పటికే అర్హులైన పలువురికి నిధుల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. కాబట్టి జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న

**- సర్పంచ్ ఉప సర్పంచ్**



**జైనూర్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
జైనూర్ మండలం జంగం గ్రామం లో కొత్తగా ఎన్నికైన పోతునూరు సర్పంచ్ పెందూర్ అనుసయా అర్జున్ ఉప సర్పంచ్ సయ్యద్ సజ్జద్ అలీ గ్రామాల్లో ప్రజల ఇంటింటికీ, ప్రతి వార్డు తిరిగి వెళ్లి మంచినీరు, డ్రైనేజీ, విద్యుత్, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని చెపుతున్నారు. ఇలా చేయడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించడమే కాక గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని ప్రజలతో చెపుతున్నారు. ప్రజలను కలిసి, వారి ఇబ్బందులను స్వయంగా విని వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని సర్పంచ్ ప్రజలతో మాట్లాడారు. గ్రామాలను ఆదర్శంగా మార్చడానికి ప్రణాళికలు రచించడం, ప్రజల పట్ల తమ బాధ్యతను చాటుకుంటూ, అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి పాటుపడతామని ప్రజలతో చెపుతు ముందుకు వెళుతున్నారు.వేరే వెంట వార్డ్ సభ్యుడు భగవత్ రావ్ జనసేన యూత్ అధ్యక్షుడు సయ్యద్ ఇర్ఫాన్ గ్రామ ప్రజలు ఉన్నారు

## జిల్లా పరిషత్ సిఈఓగా బి.రవి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**



ఆదిలాబాదు జిల్లా పరిషత్ సిఈఓగా బి.రవి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషాను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా శాఖ కార్యకలాపాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు అయ్యేలా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ వసతి గృహాలను నిరంతరం తనిఖీ చేయాలని తెలిపారు. అలాగే, ముఖ్యమంత్రి బాసర పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులను అభినందించారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినందుకు సంబంధిత అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

**జన్నారం, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**



జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ సమీపంలో నూతన ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రమాదాలు అనుకోకుండా జరుగుతాయని కాబట్టి జాగ్రత్తగా వాహనాన్ని నడపాలని అన్నారు వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్సై ఉదయ్ కిరణ్ సూచించారు వాహనదారుడు తో పాటు వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని ఆయన అన్నారు అలాగే మద్యం సేవించే వాహనం నడపవద్దని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ మైనర్లకు వాహనాలు ఇస్తే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మైనర్ తో పాటు వాహన యజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ముఖ్యంగా గంజాయిపై ప్రత్యేక నిఘా పెడుతున్నామని ఎవరైనా గంజాయి అమ్మిన సేవించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఉదయ్ కిరణ్ అన్నారు

# సర్పంచుల తీర్మానంతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్య

**- రాష్ట్ర డిజిపి బి. శివధర్**

**గుడిహత్నూర్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**

రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా అరైవ్ అలైవ్" కార్యక్రమం రూపుదిద్దుకుందని రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి అన్నారు. సోమవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్ లో జిల్లా వ్యాప్తంగా గల సర్పంచులకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాజర్షిషాతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిపి సర్పంచులకు పలు కీలక సూచనలు చేశారు. గ్రామాల్లో హెల్మెట్ ఉంటేనే వాహనదారులను అనుమతించేలా సర్పంచులు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ధరించడం, మద్య సేవించి వాహనం నడపకుండా ఉండటం వంటి ప్రాథమిక నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు "అరైవ్ అలైవ్" లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు భద్రతపై ప్రతి సర్పంచ్, ఎస్.హెచ్.జి సభ్యులు, రిసోర్స్ పర్సన్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కోరారు. గ్రామ పంచాయతీ ఎజెండాలో రోడ్డు భద్రతా అంశాలను చేర్చి విస్తృతంగా చర్చించాలని సూచించారు. ఇతర అభివృద్ధి ప్రణాళికలతో పాటు రోడ్డు భద్రతను ఒక ముఖ్యమైన అంశంగా తీసుకున్నప్పుడే గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా మారుతాయని స్పష్టం చేశారు. ప్రమాదాల తీవ్రతను వివరిస్తూ, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయిన ఒక రెవెన్యూ ఉద్యోగి ఉదంతాన్ని కలెక్టర్ ఉదాహరణగా పేర్కొన్నారు. .డిజిపి గారి దిశానిర్దేశంలో జిల్లాలో ఇప్పటికే ప్రమాదాల సంఖ్య తగ్గిందని, ఇదే స్ఫూర్తితో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి "అరైవ్ అలైవ్" లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అడిషనల్ ఎస్పీ మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్, సర్పంచులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## జనగణన 2027కు సంబంధించి, ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**- జనగణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోలికెరీ.**

**నిర్మల్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**

జనగణనలో-2027 భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోలికెరీ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో భాగంగా, త్వరలో నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు



అందించడంలో దోహదపడతాయని తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గృహ గణన ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తి ఉన్న యువత ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న 'ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం' మూడో దశలో జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. యువతకు తమ నైపుణ్యాలు పెంపుదల చేసుకునేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. ఈ ఇంటర్న్‌షిప్ 6 నుండి 12 నెలల వరకు ఉంటుందని అన్నారు. ఇందులో ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం (స్టైఫండ్), ఒకసారి అదనంగా ఇచ్చే ప్రోత్సాహకం (గ్రాంట్) 6 వేల రూపాయలు అందుతాయని వివరించారు. దీంతోపాటు అభ్యర్థులకు పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్ష బీమా యోజన వంటి పథకాల కింద ఉచిత బీమా సౌకర్యం కల్పించబడుతుందని వివరించారు. 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్హత:



10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, పిజి చదివిన, చివరి సంవత్సరం చదువుతున్న వారు అర్హులని అన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం 12 లక్షలకు మించరాదని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు తమ మొబైల్ నంబర్, ఆధార్, ఇతర విద్యార్హత పాత్రలు, పోర్టల్ ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని వివరించారు. అభ్యర్థులు గరిష్టంగా మూడు ఇంటర్న్‌షిప్ ఆప్షన్లను ఎంచుకునే అవకాశం ఉందని తెలిపారు. మరింత సమాచారం కోసం కలెక్టరేట్ లోని జిల్లా పరిశ్రమల కార్యాలయం, లేదా టోల్-ఫ్రీ నంబర్ 1800 11 6090 ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో

**- ఆదివాసి యువతకు లైసెన్సులను అందజేసిన రాష్ట్ర డిజిపి అందజేత**

**- అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక డ్రైవింగ్ లైసెన్సులు**

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి యువతకు డ్రైవింగ్ లైసెన్సులు అందజేయాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించారు. ఉట్నూర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారికి లైసెన్సులను అందజేశారు. అందజేఈ డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో నార్నూర్, గాడిగూడ, సిరికొండ, బజార్హత్నూర్, భీంపూర్ మండలాలకు చెందిన యువతీ యువకులకు మొత్తం 205 డ్రైవింగ్ లైసెన్సులు అందుకొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఆదివాసి యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం లక్ష్యంగా ఈ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు భద్రతకు సహకరించాలని, రోడ్డు నియమాలను పాటిస్తే ప్రాణనష్టాన్ని ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చని సూచించారు. ఎట్టి పరిస్థితులను డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని రాంగ్ సైడ్ ప్రయాణం త్రిబుల్ రైడింగ్ ప్రయాణం వల్ల ప్రమాదాలు సంభవించే ఆస్కారాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సక్రమ మార్గంలో ప్రయాణించడం వల్ల ఎలాంటి ఆపద సంభవించదని తెలిపారు. ఆదివాసీలకు ఇలాంటి కార్యక్రమాన్ని అందజేసిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సహకరించిన రోడ్డు ట్రాన్స్పోర్ట్ శాఖకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రహదారి భద్రత నిబంధనలు పాటించి
# సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
వాహనదారులు రహదారి భద్రత నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అరవై అలైవ్ కార్యక్రమానికి డిసిపి ఏ.భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల ఏ సి పి ప్రకాష్, జిల్లా రవాణా అధికారి, హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కొరకు రహదారులు నిర్మించిందని, ఈ క్రమంలో రహదారులపై కేజ్ వీల్స్ నడపకూడదని, నిబంధనలు ఉల్లంఘించి రహదారులకు దెబ్బతినేలా వాహనాలు నడిపినట్లైతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి, మొబైల్ వినియోగిస్తూ వాహనాలు నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయస్సు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడ్ రవాణా చేయాలని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, అనుభవానికి ప్రమాదానికి సంబంధం లేదని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా, సక్రమంగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు, కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చేయకూడదని, వాహనాలు నడిపే సమయంలో ఎట్టి పరిస్థితులలో మొబైల్ వినియోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. గ్రామ సభలలో రహదారి భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామంలో వాహనాల వేగాన్ని నియంత్రించేలా ప్రమాద ప్రాంతాలను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలలోని అంతర్గత రహదారులపై వాహనదారులకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య నిర్వహణలో భాగంగా రహదారులను శుభ్రంగా ఉంచేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల పంపిణీ చేశారు. అంతకుముందు మండలంలోని పద్దనపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన తీరు, మధ్యాహ్న భోజన మెనూ అమలు, శుద్ధమైన త్రాగునీటి సౌకర్యాలను కల్పించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పౌష్టిక ఆహారంతో కూడిన మెనూ అమలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సబ్బపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని, పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు తమ విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి : మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం సంతోష్ తమ కుటుంబానికి తాతల నుండి వస్తున్న భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై విచారించి అట్టి పట్టాను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్సెట్టిపేట మండలం పోతపల్లి (అంకతపల్లి) గ్రామానికి చెందిన ఆపు నూరి రాయలింగు తనకు గ్రామ శివారులో గల భూమి రికార్డులలో పొరపాటు నమోదయిందని, సవరించి పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాజీపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన మెండ్రపు లక్ష్మి తన భర్తకు చెందిన భూమిని ఆయన మరణించిన తర్వాత తన భర్త తమ్ముడు అక్రమంగా పట్టా చేసుకొని ప్రభుత్వ లబ్ధి పొందుతున్నారని, ఈ విషయమై విచారించి తనకు రావలసిన వాటాను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మాజీ కో ఆప్షన్ సభ్యుడు అన్వర్ ఖాన్ తన దరఖాస్తులో బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ స్థలం కబ్జా విషయంలో హైకోర్టు డిస్పోస్ ఆర్డర్ అమలు పరచాలని కోరారు. చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన అయిత రామ్ రెడ్డి పత్తి సాగు చేసుకుంటున్న తనకు చెందిన భూమి నూతన రికార్డు పుస్తకంలో నమోదు కాలేదని, నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండల కేంద్రానికి చెందిన పిల్లల మర్రి సంధ్య తాను వికలాంగురాలు, వితంతువును అని తనకు ఇల్లు నిర్మించుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమరి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన చాట్ల సుగుణ తనకు వంశపారంపర్యంగా వస్తున్న భూమిలో సంవత్సరం క్రితం ఇల్లు నిర్మించుకున్నానని, ఈ ఇంటికి నెంబర్, ఎన్.ఓ.సి. ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పల్లె మల్లేష్ ఉట్నూర్ ట్రైబల్ కోర్టులో కేసు కొనసాగుతున్న భూమికి సంబంధించి జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు అందాయని, అందిన ప్రతి దరఖాస్తుల క్షేత్రస్థాయిలో పరిశీలించి సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ంఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### ఆదివాసీ గిరిజనుల సంస్కృతి
# సంప్రదాయాలు గొప్పవి

**రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి**
**అరైవ్ అలైవ్ కార్యక్ర మంలో భాగంగా 1000 మంది వాహనదా రులకు హెల్మెట్ పంపిణీ**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని.. వాటిని కాపాడుకోవాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం కెరమెరి మండలంలోని జోడేఘాట్ గ్రామాన్ని జిల్లా ఎస్పీ నితిక పంత్. ఏఎస్పీ చిత్తరంజన్. డీఎస్పీలతో సందర్శించారు. భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మ్యుజియంని సందర్శించారు.

అరైవ్ అలైవ్ కార్యక్ర మంలో భాగంగా 1000 మంది వాహనదా రులకు హెల్మెట్ పంపిణీ చేశారు. పోలిస్ మీకోసం కార్యక్రమంలో భాగంగా 50 గిరిజన మహిళలకు కుట్టు మిషన్ల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని.. పోలీస్ శాఖ ప్రజల భద్రతతో పాటు వారి సంక్షేమం కోసం కూడా కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఆదివాసి మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. అంతకుముందు ఆదివాసి కళాకారులు సంప్రదా య దింసా, గుస్సాడి నృత్యాలను ప్రదర్శించగా.. డీజీపీ వాటిని ఆసక్తిగా వీక్షించి కళాకారులతో కలిసి ఫోటోలు దిగారు.

# ఇద్దరు స్నేహితుల మధ్య బీర్ల గొడవ : పురుగుల మందు తాగి యువకుడు మృతి



**మామడ, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన షేక్ జుబేర్ (22) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై హనుమండ్లు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం మద్యం బాటిళ్లను జుబేర్ తీసుకొని వెళ్తుండగా, రోడ్డు పక్కనే కూర్చున్న అతని స్నేహితుడు కుడికాల పోశెట్టి నాకు బీరు బాటిల్ ఇవ్వు అని అడిగారు. బీర్ల విషయమై వీరి మధ్య మాట పెరిగి కొట్టుకునే స్థాయికి వచ్చింది. దీంతో పోశెట్టి, రాజులు కలిసి జుబేర్‌ను కొట్టగా, మరుసటి రోజు గ్రామంలో పంచాయతీ పెట్టి ఇలాంటి గొడవలు మరొకసారి చేయవద్దని జుబేర్‌ను విడిచిపెట్టి సభ్యులు హెచ్చరించారు. మనస్తాపానికి గురై పురుగుల మందు తాగగా.. నిర్మల్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఈ మేరకు పది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఆదివాసీలకు తాగునీటి సౌకర్యం

**ఆరో ప్లాంట్ ప్రారంభం,**
**మెగా వైద్య శిబిరంతో సేవలు**
**కలుషిత నీటితో సతమవుతున్న**
**ఆదివాసీలకు ఆర్వో ప్లాంట్ అందజేత**
**ఉచితంగా 20 కంటి అద్దాల అందజేత**
**యువతకు స్పోర్ట్స్ స్కిట్స్ అందజేత**






**ఉట్నూర్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** మారుమూల ఆదివాసి గ్రామాల అభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో ఉట్నూర్ మండలం నర్సాపూర్ (జె) గ్రామంలో రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి గారి చేతుల మీదుగా తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఆరో (=ూ) ప్లాంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్లాంట్ ద్వారా గ్రామంలోని ఆదివాసి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రావడం వల్ల వారి ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడే అవకాశం ఉంది. కలిసి తిని కలుషిత నీటితో సతమతమవుతున్న ఆదివాసీలకు ఆపద్బాంధవుడులా ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ఆదుకొని ఆర్ వో ప్లాంట్ ను అందజేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో నిష్ణాతులైన వైద్యుల బృందం ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 1000 మంది ఆదివాసీలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులు ఉచితంగా పొందారు. రక్తపోటు, షుగర్, సాధారణ వ్యాధులు వంటి సమస్యలకు వైద్యులు చికిత్స అందించారు. పోలీసు శాఖ కేవలం శాంతి భద్రతలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతగా ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు ప్రాథమిక అవసరాలు అందించడం తమ కర్తవ్యంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువతను ఉద్దేశించి రాష్ట్ర డిజిపి మాట్లాడుతూ, వారు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని ప్రోత్సహించారు. గ్రామీణ మరియు ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి విద్యే ప్రధాన సాధనమని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ప్రజలతో మరింత సాన్నిహిత్యం పెంచుకుంటూ, సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నదని స్థానిక ప్రజలు అభినందించారు. అందులో భాగంగానే ఆదివాసీలకు ఉచితంగా 20 కంటి అద్దాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సై పాల్గొన్నారు.



## విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

**పెంచికల్‌పేట, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పోతపల్లి సర్పంచ్ దుర్గం పోషన్న ఆధ్వర్యంలో అరటిపండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు.వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి వెంకటాచలం, ఉప సర్పంచ్ గిరుగుల చిన్నయ్య, బండి మహేష్, చౌదరి గోపాల్, చౌదరి శ్రీకాంత్, ముత్తినేని తిరుపతి, కుబిడే రాజన్న, తెలిగ శంకర్, ఎల్కరి తిరుపతి, లంగారి ప్రకాష్, గంధం శేఖర్, తోగామ సాయికుమార్, అల్లూరి కిషన్, పంకజ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల నిరసన

**నిర్మల్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్, దినసరి కార్మికులు, ఫీజు వర్క్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. తమ డిమాండ్ల సాధన కోసం గత ఆరు రోజులుగా తాము సమ్మె చేస్తున్న అధికారులు ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించేందుకు ముందుకు రాకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

## రక్తదానం చేసిన పెంచికల్‌పేట్ ఉపాధ్యాయులు

**పెంచికల్‌పేట, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పెంచికల్‌పేట్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు రక్తదానం చేసి సేవా స్ఫూర్తి చాటారు. బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతులు, టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్ ఉపాధ్యాయుల సేవను అభినందిస్తూ, సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడంలో వారు మార్గదర్శకులని పేర్కొన్నారు. వీరి సేవలకు గుర్తింపుగా రావూజీ,




డా.సునీత,ఎ వెంకట్, జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి ఊశన్న, జిల్లా కార్యదర్శి ఎం రాజకమలాకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సాయికుమార్, తిరుమల్ గౌడ్, రమాకాంత్, మల్లన్న, కిషోర్ రక్తదానం చేశారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఆశతో దరఖాస్తులు సమర్పిస్తారని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. అనంతరం అర్జిదారుల నుంచి పలు దరఖాస్తులను స్వీకరించారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నూర్‌నగర్‌కు చెందిన సాజిదాబేగం తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. కెరమెరి మండలం ముఖద్దం గూడా గ్రామానికి చెందిన రాథోడ్ మనీషా గత సర్పంచ్ ఎన్నికల్లో తాను పోటీ చేసిన పత్రాలను అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఆసిఫాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన దుర్గం హోక్టు తన వ్యవసాయ భూమిలో బోరుబావి మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం ఈప్పల నవేగాం గ్రామానికి చెందిన మహమ్మద్ ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసినప్పటికీ మంజూరు కాలేదని మరోసారి దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్జిదారులు, అధికారులు పాల్గొన్నారు.



## నీతి అయోగ్ ద్వారా గ్రామాల అభివృద్ధి

**నీతి ఆయోగ్ ప్రత్యేక అధికారి రంజిత్ కుమార్**
**కలెక్టర్ హరితతో కలసి అభివృద్ధి పనులు,**
**ఆసుపత్రి సేవల పరిశీలించిన**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** తిర్యాణి మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సేవల అమలును పరిశీలించేందుకు సోమవారం జిల్లా కలెక్టర్ హరిత తో కలిసి నీతి ఆయోగ్ ప్రత్యేక అధికారి రంజిత్ కుమార్ తిర్యాణి మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పలు అంశాలపై ఆరా తీశారు. నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని వారు పరిశీలించారు. అక్కడి సౌకర్యాలు, పిల్లల హాజరు, పౌష్టికాహారం పంపిణీ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను అంగన్‌వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. నీతి ఆయోగ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, నాణ్యతపై అధికారులతో సమీక్షించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు. తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఔట్‌పేషెంట్ (ఓపీ), ఇన్‌పేషెంట్ (ఐపీ) రిజిస్టర్లను పరిశీలించి, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సిబ్బంది, వైద్య సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మండలంలో గర్భిణుల ప్రసవాలు గ్రామాల్లో జరుగుతున్నాయా లేదా ఆసుపత్రిలోనే జరుగుతున్నాయా అని ప్రత్యేక అధికారి రంజిత్ కుమార్ ప్రశ్నించగా, అన్ని డెలివరీలు ఆసుపత్రిలోనే జరుగుతున్నాయని డాక్టర్లు తెలిపారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహిస్తున్న వైద్య బృందాన్ని అభినందించారు.ఈ పర్యటనలో డీఎంహెచ్ఓ సీతారాం, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడివో మల్లేష్, డాక్టర్లు కృష్ణ, అక్షయ్, పల్లవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీజీ ఆర్టీసీ ఆధ్వర్యంలో ర్యాలీ



**నిర్మల్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో 99-ఋఎ ాష్ఠిఅశీఅ ాశ్రీఖఅ ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు . స్థానిక బస్ డిపో నుండి శివాజీ చౌక్ వరకు ఆర్టీసీ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. మోటారు వాహనదారులకు డిపోమేనేజర్ కే పండరి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన వాహనదారుకు అప్రమత్తంగా వాహనాలు నడపాలని మోటార్ సైకిల్ వాహన దారులు క్రమంగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని, వాహనాలు నడిపేముందు ఒక్కసారి మన కుటుంబ సభ్యులను గుర్తుచేసుకోవాలని, వేగం కన్నా ప్రాణం మిన్న రణం తిరిగిరానిది. రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలని ఆయన కోరారు. కార్యక్రమములో అసిస్టెంట్ ఇంజనీర్) నవీన్ కుమార్ ఎస్.టి. ఐ.శకుంతల పాల్గొన్నారు.




## ప్రయాణికుల భద్రతనే లక్ష్యంగా

# ఆర్టీసీ బస్సులో సిసిటీవీ కెమెరాల ఏర్పాటు

**బస్సులో భరోసా కార్యక్రమం ప్రారంభం**
**175 బస్సుల్లో, 175 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు.**
**జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా బస్సుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు.**

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
ప్రయాణికుల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆదిలాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో వినూత్న చర్యలు చేపట్టబడినవి. ఆదిలాబాద్ జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా "బస్సులో భరోసా" కార్యక్రమం కింద జిల్లాలో నడుస్తున్న ఆర్టీసీ బస్సులన్నింటిలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్, డీలక్స్ తదితర అన్ని రకాల బస్సుల్లో మొత్తం 175 సీసీటీవీ కెమెరాలను అమర్చడం ద్వారా ప్రయాణికుల భద్రతకు మరింత భరోసా కల్పించబడింది. ఈ కెమెరాల ద్వారా బస్సులలో జరిగే దొంగతనాలు, మహిళలపై వేధింపులు, ఇతర నేరాలను తక్షణమే గుర్తించి అరికట్టే అవకాశం కలుగుతుంది. ఈ చర్యలు "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా అమలు చేయబడుతూ, ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంపొందించడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఉన్నాయి. సీసీటీవీ వ్యవస్థ ద్వారా ప్రతి బస్సులో జరిగే కార్యకలాపాలపై పర్యవేక్షణ ఉండటంతో, నేరాలకు పాల్పడే వ్యక్తులు భయపడే అవకాశం ఉంది. ఈ కార్యక్రమాన్ని ఈరోజు రాష్ట్ర పోలీసు ప్రధాన అధికారి (డిజిపి) బి. శివధర్ రెడ్డి ప్రారంభించారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా ఈ విధమైన ఆధునిక భద్రతా వ్యవస్థను అమలు చేయడం విశేషం. జిల్లా పోలీసు శాఖ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కట్టుబడి ఉందని, ప్రయాణికులు కూడా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పి అండ్ ఎల్ ఐజి గజరావ్ భూపాల్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.





# గతంలో లొంగిపోయిన మాజీ మావోయిస్టు సభ్యులకు ఇళ్ల స్థలాలు

**అమర పోలీసు కుటుంబానికి సాయం, కారుణ్య నియామక పత్రాలు అందజేత**



**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
గతంలో జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ సిపిఐ మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇళ్ల స్థలాలు అందజేయడం జరిగింది. బోథ్ దళానికి చెందిన కొమరం సుశీల ఏ రూపక్క 29.01.1992 న లొంగిపోగా, కుంటాల/బోథ్ దళాలకు చెందిన కుమరం సక్కుబాయి ఏ వసంతక్క 24.04.2001 న లొంగిపోయారు. ఈ ఇద్దరు లొంగిపోయిన సభ్యులకు రావలసిన లబ్ధులు కల్పించి, ఈరోజు రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టలవాడలో ఇళ్ల స్థలాలు అందజేయడం జరిగింది. అదేవిధంగా, అల్లంపల్లి ఫైరింగ్ ఘటనలో మరణించిన పీసీ జె. ముకుందరావు గారి కుటుంబానికి అండగా, మావల మండలం దుబ్బగూడా గ్రామంలో ఇంటి స్థలం పట్టా పాస్‌బుక్‌ను ఆయన భార్య విమల గారికి అందజేశారు.

**ఆలంపల్లి ఘటన..**
1987 సంవత్సరంలో కడెం మండలం ఆలంపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, పోలీసుల మధ్య భీకరమైన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఎస్సైలతో సహా 11 మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారు. ఆలంపల్లిలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి మావోయిస్టుల గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో, మావోయిస్టులు పన్నాగంతో పోలీసులను రప్పించి పైశాచికంగా తుపాకులతో కాల్చారు. ఉమ్మడి జిల్లాలో ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్, ఈ ఘటన జ్ఞాపకార్థం పోలీస్ హెడ్ క్వార్టర్ లో మూడంతస్తుల భవనం అలంపల్లి కాంప్లెక్స్ నిర్మించడం జరిగింది. ఇక కారుణ్య నియామకాల కింద, విధుల్లో ఉండగా మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం సాయం అందించింది. దిగంబర్ గారు 2025లో గుండెపోటుతో మృతిచెందగా, శాలరీ ప్యాకేజీ కింద రూ.10 లక్షలు కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే,



శివాజీ గారు 2026లో అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన కుమారుడు పృధ్వికి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. ఎజ రమణ రెడ్డి గారు 2025లో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యుడికి కూడా రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం లొంగిపోయిన మాజీ మావోయిస్టు సభ్యుల పునరావాసానికి, అలాగే విధుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా నిలుస్తోందని అధికారులు తెలిపారు. రాష్ట్ర పిఅండ్ఎల్ ఐజి గజరావ్ భూపాల్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి మౌనిక, డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇంటెలిజెన్స్ భవనాలను ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
ఆదిలాబాద్ పట్టణంలోని మావలనందు ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ కు చెందిన మూడు డిఎస్పి, సిఐ, ఎస్ఐ క్వార్టర్స్ లను రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారు పోలీసు అధికారుల సమక్షంలో లాంఛనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది.



# పెళ్లిళ్లలో వరకట్నాలు బంద్

**ఉట్నూర్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
ఏజెన్సీలోని ఆదివాసీ సమాజం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. నేటి సమాజంలో పేద కుటుంబాలకు పెళ్లిళ్లు పెను భారంగా మారుతున్నాయి. ఉన్న ఆస్తులను అమ్ముకొని, అప్పులు చేసి కట్న, కానుకలు అందించి పెళ్లిళ్లు చేసి ఇబ్బందులు పడుతున్న సందర్భంగా ఆదివాసీలు చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. ఇక ఆదివాసీ గూడాల్లో జరిగే పెళ్లిళ్లలో ఇక కట్న, కానుకలు తీసుకోవద్దని నిషేధం విధించారు. ఈ నిర్ణయంతో ఆదివాసీ సమాజం తీసుకున్న నిర్ణయాన్ని ఆదర్శనీయమని పలువురు అభినందిస్తున్నారు. అయితే ఉట్నూర్ మండలంలోని గొండుగూడ జీ పంచాయతీలో ఆత్రం భీంబాయి, దశ్వంత్ రావ్ దంపతులకు ఇద్దరు కుతుళ్లు ఉన్నారు. వారిది నిరుపేద కుటుంబం. కూలీ చేసుకోని జీవనం సాగిస్తున్న కుటుంబం. ఈ దంపతులకు మొదటి కుమార్తె ఆత్రం రంభబాయికి పెళ్లి ఫిక్స్ అయింది. ఇక నుండి గ్రామంలో కట్న, కానుకులు నిషేధిస్తూ తీర్మాణించడమే కాకుండా ఆ నిరుపేద కుటుంబానికి గ్రామస్తులందరూ ఏకమై ప్రతి ఇంటింటికి రూ. 200 చొప్పున జమ చేసి 21వేల రుపాయలు గ్రామ పటేల్, గ్రామ సర్పంచ్ సమక్షంలో కుటుంబ సభ్యులకు అందించారు.

**వరకట్నాలు తీసుకోమని ఏకగ్రీవ తీర్మాణం..**
నార్నూర్ మండలంలోని బలన్‌పూర్ గ్రామంలో వరకట్నరహిత దిశగా అడిగులేసింది. గత సోమవారం గ్రామస్తులందరూ కలిసి ఇకపై ఆదివాసి పెళ్లిళ్లలో వరకట్నాలు తీసుకోమని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. గ్రామానికి చెందిన కోవ కామేశ్వరి వివాహానికి గ్రామస్తులు స్వచ్ఛందంగా 25.101 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఇలా అనేక ఆదివాసీ గ్రామాల్లో నూతన ఓరవడికి శ్రీకారం చుట్టారు. ఇక అడవిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న అడవి బిడ్డల ఆచార వ్యవహారాలు అందరికంటే భిన్నంగా ఉంటాయి. ఎంతో నియమనిష్టతో నిర్వహించుకునే ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు తోడుగా ఆదివాసులు నూతన ఆచారానికి తెరలేపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గ్రామాల్లో ఇక నుండి ఆడవి బిడ్డల పెళ్లిళ్లలో కట్న, కానుకలు లేకుండా పెళ్లి జరిపించాలని గొప్ప ఆలోచనలతో ముందుకు వస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సుమారుగా అనేక ఆదివాసీ గ్రామాల్లో కట్న,కానుకలు లేకుండా పెళ్లిళ్లి జరిగినట్లు ఆదివాసీ పెద్దలు తెలిపారు. అదే విధంగా ఇప్పటి నుండి

**ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని..**
పెళ్లి చేయాలంటే ఎన్ని లక్షలిస్తారు, బంగారం ఎన్ని తులాలు పెడతారు, ఏమైన కారు, బండి కొనిస్తారా? ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం వస్తాయి. ఉన్న డబ్బులు సరిపోకుంటే అప్పులు తీసుకవచ్చి పెళ్లి ఎలాంటి అటంకాలు జరగకుండా ఎంతో అర్భాటంగా ఘనంగా నిర్వహిస్తారు. ఒకే పెళ్లికి ఇవన్ని చేయాలంటే లక్షలు కావాల్సిందే. పేదలు, సామాన్య కుటుంబాలకు పెళ్లి అంటే పెద్ద పరీక్షగా మారుతుంది. ఇలాంటి ఇబ్బందులును దృష్టిలో పెట్టుకొని ఆదివాసీ సమాజం పెళ్లికి కట్నకానుకలు నిషేదంపై తీర్మాణాలు చేయడమనేది అందరికి ఆదర్శ నిర్ణయంగా చర్చిస్తున్నారు.

**నిరుపేద కుటుంబాలకు విరాళాలు సేకరణ..**
ఆదివాసీ గూడాలలో నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఆదుకునేందుకు ప్రతి ఇంటింటికి నుండి విరాళాలను సేకరిస్తున్నారు. ఉట్నూర్ మండలంలోని గోండుగూడ, ఘన్పూర్, కన్నాపూర్, మారుగూడ, నార్నూర్, ఇంద్రవెల్లి, గాదిగూడ, సిరికొండ, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, తిర్యాణి ఇతర మండలాల్లోని ఆదివాసీ గూడాలలో ప్రతి ఇంటింటి నుండి కనీసంగా 200 రుపాయలను విరాళాలుగా సేకరించి గ్రామ పటేల్ ఆధ్వర్యంలో పెళ్లికి అండగా నిలుస్తున్నారు.

**భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఆదివాసీ పెద్దలు**
ఆదివాసీ గ్రామాల్లో జరిగే పెళ్లిళ్ళు ఇక కట్న, కానుకులను నిషేధిస్తూ తీర్మాణాలు చేశామని ఆదివాసీ పెద్దలు పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయంతో భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలువనున్నది. కట్న, కానుకల నిషేధ నిర్ణయంతో ఐక్యతను సైతం కాపాడుతుందన్నారు. ఈ నిర్ణయంతో పేద, సామాన్య కుటుంబంపై ఆర్థిక భారం సమస్య తగ్గుతుందని పేర్కొన్నారు.



# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి



## జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి

**మంచిర్యాల, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని,



ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరు కాగా, వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు నియమించబడిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి




## రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించడంపై ప్రభు త్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించేందుకు పోలీ సు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమా లు నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై నిర్వహించిన అలైవ్అరైవ్ కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ హెల్మెట్ ఆకార నిర్మాణా న్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యా లయంలో మొక్కలు నాటారు. భరోసా కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, వీఓఏసీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. వాంకిడి మండలంలో నిర్మిస్తున్న ఫైరింగ్ రేంజ్ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్రం లో రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కు టుంబాలు తీవ్రంగా నష్టపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యం గా 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగినవారే ఎక్కువగా ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఇప్పటివ రకు రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల బారినపడి సుమారు 7,500 మంది మరణించారని చెప్పారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఉద్యమంలా తీసుకొని ప్రతి జిల్లాలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నా రు. ప్రజల్లో హెల్మెట్ వినియోగం పెంచేందుకు ప్రతీకాత్మ కంగా హెల్మెట్ ఆకార నిర్మాణాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాఫి క్ నియమాలను ఖచ్చితంగా పా టిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావం గణనీయంగా తగ్గి ందని, ప్రస్తుతం రాష్ట్రంలో కొద్ది మంది మావోయిస్టులే ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నితికా పంత్, అదనపు ఎస్పీ చిత్తరంజన్, డీఎస్పీ వహీదు ద్దీన్, సీఐలు బాలాజీ వరప్రసాద్, రమేష్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు అవకాశం

**సాత్నాల, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా మీసేవ కేంద్రాల ఏర్పాటుకు జిల్లా అధికార యంత్రాంగం అవకాశం కల్పించింది. ఇందులో భాగంగానే సాత్నాల మండలంలో రెండు మీసేవ కేంద్రాల ఏర్పాటుకు అవకాశం ఉండగా.. స్థానిక మండల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జాదవ్ రామారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని కాన్ప మేడిగూడ, సైద్‌పూర్ గ్రామాల్లో మీసేవ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉందని.. కావున మండలానికి చెందిన వారు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఈ నెల 27వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**బోథ్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలో గల 70 సంవత్సరాల పురాతనమైన మార్కండేయ నూతన ఆలయ నిర్మాణానికి సోమవారం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం దేవుడు కల్పించిన వరమని మార్కండేయుడే తన గుడి నిర్మాణానికి నా ద్వారా మోక్షం కల్పించుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, నారాయణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, మల్లేష్, ప్రశాంత్, రమణ గౌడ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# హిజ్రాలు అడిగినంత ఇవ్వాల్సిందే..!

## శుభకార్యం జరిగే ఇంటి యజమానికి ఆటోతో గుద్దడంతో రెండు కాళ్లకు గాయాలు





**లక్ష్మణచాంద, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)** చింతలంచంద గ్రామంలో ఆదివారం రోజు లింగట్ల రాజన్న గృహప్రవేశం ఉందని తెలుసుకొన్న కొందరు హిజ్రాలు ఆటో డ్రైవర్‌తో కలిసి వచ్చి 11000 రుపాయలు డిమాండ్ చేశారు. వాళ్ళు మాకు తోచినంత 3000 రుపాయలు ఇస్తాం అన్న వినకుండా ఇంట్లో వాళ్ళందరిని బూతు మాటలు తిడుతూ.. బట్టలు పైకి లేపి ఆడవాళ్ళకి వాళ్ళ అంగాలను చూపిస్తూ మీరు నాశనం అవుతారు, మీ పిల్లలు కూడా నాశనం అవుతారు అంటూ తిట్టారు. డబ్బులు ఇచ్చిన ఎందుకు తిడుతున్నారు, ఇచ్చినవి తీస్కొని వెళ్ళండి అని చెప్పినా వినకుండా, ఆటో స్టార్ట్ చేసి ఇంటి యజమాని రాజన్నను రన్నింగ్‌లో ఉన్న ఆటోతో తోసి, కాళ్లపై నుండి ఆటో ఎక్కించి గాయపరిచారు. రాజన్నకు తీవ్ర రక్త స్రావం జరిగి రెండు కాళ్లు గాయపడ్డాయి. అలాగే వాళ్ళని వెంబడించినా, అడ్డం వచ్చినా, అడ్డుపెట్టిన ఆటోతోని గుద్దుకుని మరి వెళ్ళారు. అలాగే ఆపిన వాళ్ళని కూడా గుద్దుకుని వెళ్ళారు. వీళ్ళు ఎక్కడ కనిపించినా పైన తెలిపిన నెంబర్‌కి కాల్ చేయండి లేదా దగ్గర ఉన్న పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేయండి. లేదంటే వీళ్ళు అమాయక పేద కుటుంబాలును రోడ్డుకు లాగే స్థితికి తీసుకొస్తున్నారు. అందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అలాగే వీళ్ళు ఎక్కడ ఫంక్షన్‌లకి, ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ఉండేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా రాజన్న బాధిత కుటుంబీకులు కోరుతున్నారు.

# ఇంటెలిజెన్స్ భవనాలను ప్రారంభించిన డిజిపి

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)** ఆదిలాబాద్ పట్టణంలోని మావలనందు ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ కు చెందిన మూడు డిఎస్పి, సిఐ, ఎస్ఐ క్వార్టర్స్ లను రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారు పోలీసు అధికారుల సమక్షంలో లాంఛనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది.







## మ్యాగజైన్ కవర్ పేజీపై రామ్ చరణ్



అగ్రకథానాయకుడు రామ్ చరణ్ ప్రముఖ మ్యాగజైన్ 'ఎస్క్వైర్ ఇండియా' కవర్ పేజీపై మెరిశారు. ప్రస్తుతం 'పెద్ది' సినిమాతో బిజీగా ఉన్న చరణ్ ఫొటోను 'ఎస్క్వైర్ ఇండియా' ఏప్రిల్ ఎడిషన్‌పై ముద్రించింది. ఈ ఫొటో షూట్‌ను దుబాయ్‌లో నిర్వహించారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. చరణ్ అభిమానులు దీన్ని షేర్ చేస్తూ ఫుల్ ఇంటర్వ్యూ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాగజైన్ కవర్ పేజీపై మెరిసిన తొలి హీరోగా గతంలో ఎన్టీఆర్ నిలవగా.. రెండో హీరోగా చరణ్ రికార్డు సృష్టించారు.ప్రస్తుతం రామ్ చరణ్ 'పెద్ది' సినిమాతో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. తాజాగా ఈ సినిమాపై నటుడు సాయికుమార్ అప్‌డేట్ ఇచ్చారు. ఓ పాట షూటింగ్ జరుగుతోందని, రామ్ చరణ్ అదరగొడుతున్నారని చెప్పారు తాను కూడా సినిమా కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. దీంతో పెద్దిలో సాయి కుమార్ కూడా నటిస్తున్నట్లు ఖరారైంది. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదల కానుంది ఇప్పటికే విడుదలైన పాటలు కోట్ల వ్యూస్‌తో ట్రెండ్ క్రియేట్ చేశాయి.

## అందుకే సింగిల్



టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్‌లో రామ్ పోతినేని ) ఒకరు. ఆయన సింగిల్ స్టేటస్‌పై తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. సింగిల్‌గా ఉండడం తనకు ఇష్టమని అన్నారు. "నేను చిన్నప్పటి నుంచి ఒంటరిగా ఉండటానికే అలవాటు పడ్డాను. ఖాళీ సమయాన్ని కూడా ఆస్వాదిస్తాను. స్నేహితులతో, ఇతర వ్యక్తులతో గడపడం ఇష్టమే అయినా.. నాకోసం నేను సమయాన్ని కేటాయించుకోవడంలో ఆనందం ఉంటుంది. ఆ ఏకాంతం నాకు ఎంతో ప్రశాంతతను ఇస్తుంది. ఎవరైనా నా జీవితంలోకి వస్తే వారితో సమయం గడపడానికి నేను సిద్ధమే. ఒకవేళ ఎవరూ రాకపోయినా ఒంటరిగా అయినా మరింత సంతోషంగా ఉంటాను. ఇది నా వ్యక్తిత్వం మాత్రమే, కావాలని తీసుకున్న నిర్ణయం కాదు" అని రామ్ తెలిపారు. సినిమా రంగంలో ఎప్పుడూ వందలాది మందితో ఉండడం తప్పదని.. అయితే అంతమంది మధ్య కూడా తనకంటూ ఒక ప్రత్యేక ప్రపంచాన్ని నిర్మించుకున్నానని రామ్ తెలిపారు. ముఖ్యంగా లాక్‌డౌన్ సమయంలో ఏడాదిన్నర పాటు ఒంటరిగా ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు.

## గ్లోబల్ ఐకాన్‌గా 'నేషనల్ క్రష్'

ప్రఖ్యాత కెల్విన్ క్లెయిన్ (సీకే) బ్రాండ్ కి ప్రమోటర్ గా దిశా పటానీ ప్రకంపనల్ని మర్చిపోక ముందే ఇప్పుడు అంతర్జాతీయ బ్రాండ్ విక్టోరియా సీక్రెట్స్ లోదుస్తుల బ్రాండ్ కి ట్రిప్తి దిమ్రీ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది. ఇది ట్రిప్తీకి గేమ్ ఛేంజర్ కాబోతోందా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. పూర్తి వివరాల్లోకి వెళితే...ప్రముఖ అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్ `విక్టోరియా సీక్రెట్` భారతీయ మార్కెట్లోకి తన ముద్రను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా బాలీవుడ్ నటి త్రిప్తి డిమ్రీని తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్లు ప్రకటించింది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ నటిగా త్రిప్తి సరికొత్త చరిత్ర సృష్టించింది. `యానిమల్` సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిన ఈ బ్యూటీ ఇప్పుడు గ్లోబల్ ఫ్యాషన్ రంగంలో భారతీయ ప్రతిభను చాటుతోంది.ఈ అద్భుతమైన ప్రయాణం గురించి త్రిప్తి డిమ్రీ స్వయంగా తన సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను షేర్ చేసింది. అందులో విక్టోరియా సీక్రెట్‌కు చెందిన స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌లో ఆమె ఎంతో కాన్ఫిడెంట్‌గా, గ్లామరస్‌గా కనిపించింది. ఆత్మవిశ్వాసం, సాధికారత, వైవిధ్యానికి ప్రతిరూపమైన విక్టోరియా సీక్రెట్ కుటుంబంలో భాగం కావడం ఎంతో గర్వంగా ఉంది అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఈ సహకారంకేవలం ఫ్యాషన్‌కే పరిమితం కాకుండా.. భారతీయ మహిళల వ్యక్తిత్వాన్ని అంతర్జాతీయ వేదికపై ప్రతిబింబించేలా ఉంది.విక్టోరియా సీక్రెట్ వంటి ప్రతిష్టాత్మక బ్రాండ్ ఒక భారతీయ ముఖాన్ని ఎంచుకోవడం వెనుక బలమైన వ్యూహం కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఈ బ్రాండ్ కేవలం పరిమిత అందాల పోటీల ప్రమాణాల నుండి బయటకు వచ్చి బాడీ పాజిటివిటీ, విభిన్న సంస్కృతులకు ప్రాధాన్యత ఇస్తోంది. త్రిప్తి డిమ్రీ తన సహజసిద్ధమైన నటనతో గ్లామర్‌తో యువతలో విపరీతమైన ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది.



## మళ్ళీ 'బంగార్రాజు' మ్యాజిక్?

యువ సామ్రాట్ నాగ చైతన్య త్వరలో 'వృషకర్మ'తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇటీవల 'తండేల్'తో భారీ విజయాన్ని అందుకున్న తర్వాత నాగచైతన్య నుంచి వస్తున్న ఈ భారీ చిత్రంపై అక్కినేని ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల్లో కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ఇక 'వృషకర్మ'తో పాటు చైతు చేతిలో పలు ప్రాజెక్టులో ఉండగా.. దర్శకుడు కళ్యాణ్ కృష్ణతో ఓ సినిమా ఓకే చేసినట్లు టాక్. ఇప్పటికే కళ్యాణ్ కృష్ణ దర్శకుడిగా 'బంగార్రాజు' సినిమా వచ్చిన విషయం తెలిసిందే. ఇందులో నాగచైతన్యతో పాటు నాగార్జున కూడా నటించాడు. ఇప్పుడు ఇదే కాంబినేషన్ మరోసారి స్క్రీన్‌పైకి రాబోతున్నట్లు టాలీవుడ్ వర్గాల వార్తలు వినిపిస్తున్నాయి. ఇందులో నిజం ఎంత ఉందో తెలియాలంటే దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది.



# ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా విజయవంతం

**ఆదివాసి యువతకు లైసెన్సులను అందజేసిన రాష్ట్ర డిజిపి అందజేత**
**అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా**
**ఆదివాసులకు ప్రత్యేక డ్రైవింగ్ లైసెన్సులు**
**ఐదు మండలాల యువతకు లైసెన్సుల అందజేత**

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసి యువతకు డ్రైవింగ్ లైసెన్సులు అందజేయాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభమైన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు ఉట్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమంలో పాల్గొని డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారికి లైసెన్సులను అందజేయడం జరిగింది. ఈ డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో నార్నూర్, గాడిగూడ, సిరికొండ, బజార్హత్నూర్, భీంపూర్ మండలాలకు చెందిన యువతీ యువకులకు మొత్తం 205 డ్రైవింగ్ లైసెన్సులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఆదివాసి యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం లక్ష్యంగా ఈ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు భద్రతకు సహకరించాలని, రోడ్డు నియమాలను పాటిస్తే ప్రాణనష్టాన్ని ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చని సూచించారు. ఎట్టి పరిస్థితులను డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని రాంగ్ సైడ్ ప్రయాణం త్రిబుల్ రైడింగ్ ప్రయాణం వల్ల ప్రమాదాలు సంభవించే ఆస్కారాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సక్రమ మార్గంలో ప్రయాణించడం వల్ల



ఎలాంటి ఆపద సంభవించదని తెలిపారు. ఆదివాసీలకు ఇలాంటి కార్యక్రమాన్ని అందజేసిన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సహకరించిన రోడ్డు ట్రాన్స్పోర్ట్ శాఖకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది పాల్గొన్నారు.



## ఈనెల 18న హిందూ సమ్మేళనం
# విజయవంతం చేయాలి

**బెజ్జూర్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలో ఈనెల 18న నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు సామల తిరుపతి పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా ఈనెల 18న మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించబోయే హిందూ సమ్మేళనం గురించి కరపత్రాల ఆవిష్కరణ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు సామల తిరుపతి ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం సరోజా తిరుపతి,ఉప సర్పంచ్ ఆదర్శ్,మండలం ఆర్ఎస్ఎస్ ప్రముఖ తంగడపల్లి నీలేష్, ఖండ బౌద్ధిక్ ప్రముఖ లింగం పద్మాకర్, ఖండ కార్యవాహ పొట్టే విలాస్,హిందు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సర్పంచుల తీర్మానాలతో ప్రమాదాల నివారణ సాధ్యం





**36 గ్రామ పంచాయతీలు రోడ్డు భద్రత, గంజాయి నిర్మూలనపై తీర్మానాలు**
**రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే ప్రధాన లక్ష్యం**
**జిల్లా వ్యాప్తంగా సర్పంచులు, రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులతో సమావేశం**

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
ఈరోజు గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో జిల్లా వ్యాప్తంగా గల సర్పంచులు మరియు సుమారు 500 మంది రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులతో సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర డిజిపి ఆలోచనతో ప్రారంభమైన "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎస్పీ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ క్లబ్లు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో సర్పంచులు తీర్మానాలు చేసి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మత్తు పదార్థాల వినియోగాన్ని నివారించడం వంటి అంశాలపై ప్రజలకు చైతన్యం కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 36 గ్రామపంచాయతీలు స్వచ్ఛందంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని తీర్మానాలు చేసి ప్రజలను రాష్ట్ర డిజిపి గారికి అందజేయడం జరిగింది. గ్రామాలలో ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడంలో రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందజేయబడగా, ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం తగ్గించేందుకు ప్రథమ చికిత్స అందించడంపై శిక్షణ ఇవ్వబడింది. అలాగే నిష్ణాతులైన వైద్యులచే సీపీఆర్ శిక్షణ కూడా నిర్వహించబడింది. ఈ సమావేశంలో 36 గ్రామపంచాయతీల సర్పంచులు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేస్తామని తీర్మానాలు చేసి, వాటి ప్రతులను రాష్ట్ర డిజిపి గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది పాల్గొన్నారు.




## ఇండ్ల గణన కార్యక్రమాన్ని
# పకడ్బందీగా చేపట్టాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
జనాభా లెక్కలలో భాగంగా మే 11 నుంచి నిర్వహించనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జనాభా గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ, అవసరమైన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్ల జాబితా బ్లాక్లను రూపొందించడం, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను పూర్తిచేయాలని సూచించారు. ప్రక్రియ నిర్వహణలో పొరపాటులకు తావు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. త్వరలో మండలాల వారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# రాష్ట్ర డిజిపికి ఘన స్వాగతం

**నిర్మల్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో భరోసా కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల లు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. డీజీపీకి స్వాగతం పలికిన వారిలో అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, సాయి కిరణ్, తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర స్థాయిలో మెరిసిన రాఘవేంద్ర కరిమల కళాశాల విద్యార్థులు

**జన్నారం, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో జన్నారం మండలంలోని రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థి బురగడ్డ అఖిల్ గౌడ్ 470 మార్కుల గానం 457 మార్కులు సాధించి రాష్ట్రం స్థాయి ర్యాంకు సాధించారు. అదేవిధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు సైతం అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి దాసరి కార్తీక్ 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో పదవ ర్యాంక్ సాధించారు. ఇదే తరహాలో మోవారి ఆకాష్ (981), గుమ్మడి మేఘన (965), రాగుల అక్షయ (947), సాంబారు శివాని (956) మార్కులు సాధించి బిపిసి రెండవ సంవత్సరంలో మండల టాపర్ గా నిలిచారు. మాటూరి వైష్ణవి (944) మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలుచుంది. ఈ విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుంచి ఆది నుంచి విద్యార్థినీ విద్యార్థులకు కార్పొరేట్ కళాశాల తరహాలో చక్కని బోధన చేయడం వల్లనే ఈ ఫలితాలు రావడం జరిగిందని, మునుముందు రోజుల్లో ఇంతకంటే మెరుగైన ఫలితాలు రావడానికి కృషి చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఐఐటీ, నీట్ తరహా పరీక్షలు రాయడానికి అన్ని విధాల





విద్యార్థులను తయారుచేస్తున్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను రాఘవేంద్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ లక్ష్మణ్, అధ్యాపక బృందం అభినందించారు.



# నిఘ నేత్రంలో ఆదిలాబాద్ జిల్లా

## 490 నూతన సీసీటీవీ కెమెరాల ప్రారంభం

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నేరాలు జరగకుండా జరిగిన నేరాలు ఛేదించడానికి పూర్తిగా నిఘా నేత్రంలో రావడానికి దాదాపు ఆదిలాబాద్ పట్టణంలో నూతనంగా మరియు అదనంగా 207 సిసిటీవీ కెమెరాలు మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాలలో, గ్రామాలలో నూతనంగా 283 సీసీటీవీ కెమెరాలను ఈరోజు రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి స్థానిక పట్టణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 700 సిసి టీవీ కెమెరాలతో పర్యవేక్షణ కొనసాగుతుంది. నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకంగా ఉంటూ, ఒక కెమెరా 100 మంది పోలీసు సిబ్బందితో సమానంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రజలు, వ్యాపార సంస్థలు, తమ గ్రామాలలో పట్టణాలలో వీధులలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేరస్తులు సీసీటీవీ కెమెరాలు ఉన్న ప్రదేశాలలో నేరాలను చేయడానికి భయపడతారని తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద నేరాల నియంత్రణ 24 గంటలు క్రమం తప్పకుండా జరుగుతూ ఉంటుందని, నేరాలను నియంత్రించేందుకు నిష్ణాతులైన పోలీసు సిబ్బంది అనుక్షణం పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు. ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, పరిపాలన అదనపు ఎస్పి పి మౌనిక,శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.







# రిమ్స్‌లో ముదురుతున్న రీల్స్ పిచ్చి

### ఆపరేషన్ థియేటర్‌లలో రోగుల వార్డుల్లో రీల్స్ చిత్రీకరణ
### ఖరీదైన యంత్రాలపై కూర్చొని రీల్స్ చేసిన మెడికోలు
### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రిమ్స్ అధికారులు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో వైద్య సేవలకు ప్రధాన ఆధారమైన రిమ్స్ ఆసుపత్రిలో అధికారుల పర్యవేక్షణ లోపంతో మెడికోలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రిమ్స్ ఆస్పత్రిలోని కొందరు మెడికోల రీల్స్ పిచ్చి రోజురోజుకు ముదురుతోంది. ఏకంగా ఆస్పత్రిని రీల్స్ చిత్రీకరించే ఫిల్మ్ స్టూడియోగా మార్చేశారు. డ్యూటీ అయిన తర్వాత తమ హాస్టల్ గదుల్లో, ఇతర ప్రాంతాల్లో సరదాగా రీల్స్ చేస్తే పర్వాలేదు. కానీ డ్యూటీ సమయంలో అదికూడా ఆపరేషన్ థియేటర్ లలో, ఖరీదైనా యంత్రాలపై కూర్చొని రీల్స్ చిత్రీకరించడం చేస్తున్నారు. రోగుల వార్డుల్లో రోగులను పట్టుకుని రీల్స్ చేయడం విమర్శలకు దారి తీస్తోంది. మెడికోలు చేస్తున్న రీల్స్‌లపై రిమ్స్ అధికారుల నియంత్రణ లేకపోవడంతోనే మెడికోలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. రీల్స్ పిచ్చిలో పడి వైద్య వృత్తి పవిత్రత దెబ్బతీసేలా ప్రవర్తించడం సరికాదని భావన ప్రజల నుండి వ్యక్తం అవుతోంది. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మెడికోలు, రిమ్స్ అధికా రులపై చర్యలు తీసుకోవాలని ప్రజల నుండి డిమాండ్ వినిపిస్తోంది.

# చిన్న ఉద్యోగులపై కక్ష సాధింపు ఎందుకు

**నిర్మల్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని బంగల్పేట చెందిన ఆర్పి కే సంధ్యారాణి గత ఎన్నికల్లో అధికార పార్టీకి సహకరించలేదన్న ఉద్దేశంతో తనను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల నుంచి తాను ఆర్పి గా పనిచేస్తున్నానని సంగతి తీర్మానం లేకుండా కొందరు నాయకులు తనపై కక్ష కట్టి ఆర్పి నుంచి తొలగించారని తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తాను వేరే పార్టీలో పనిచేసినట్టు చేస్తున్న ఆరోపణలు నిజం లేదని అన్నారు. ఈ విషయమని జిల్లా కలెక్టర్కు విన్నవించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళా సంఘాల సభ్యులు సంఘీభావం తెలిపారు.





మన ఇసుక - వాహనం'

# పోర్టల్ పటిష్ట అమలు

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశం

**ఆదిలాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
ఇసుక బుకింగ్, రవాణా ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా, సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం పోర్టల్ పై అవగాహన, ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా రిజిస్ట్రేషన్, బుకింగ్ విధానంపై హైదరాబాద్ నుండి కోఆర్డినేటర్ నరేష్ వర్చువల్ విధానం ద్వారా అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక బుకింగ్, రవాణా ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకూడదని, అధికారులు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. ఇసుక బుకింగ్ సమయంలో సరైన పత్రాలను అప్‌లోడ్ చేయడం తప్పనిసరని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రైవేట్ పనుల కోసం ప్రాపర్టీ ట్యాక్స్ రసీదు, నీటి బిల్లు, కరెంటు బిల్లు లేదా బిల్డింగ్ పర్మిషన్ వంటి పత్రాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. కేవలం ట్రాక్టర్ =జ పత్రం ఆధారంగా అనుమతులు ఇవ్వడం కుదరదని, క్షేత్రస్థాయిలో వార్డు ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు వీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక రవాణాలో ప్రస్తుత నిబంధనల ప్రకారం ఒక ఇందిరమ్మ ఇంటికి 8 ట్రిప్పుల వరకు ఇసుక పొందే అవకాశం ఉందని, అవసరమైతే దీనిని 10 నుండి 12 ట్రిప్పులకు పెంచే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తమ మొబైల్ నంబర్ ద్వారా పోర్టల్‌లో సులభంగా బుక్ చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోర్టల్‌లో వచ్చే దరఖాస్తులు తహశీల్దార్లు, వార్డు ఆఫీసర్ల స్థాయిలో దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జాప్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను 7569538588, 9491053611 అందుబాటులోకి తెచ్చామని, ఏవైనా ఇబ్బందులుంటే సంప్రదించాలని సూచించారు. ఆర్డీఓ స్రవంతి, డిపిఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ రాజు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



### అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
### ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ తో పాటు సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. కనీస మద్దతు ధర క్వింటాల్ కి రూ. 2400/- ఉందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ పంటలను అమ్మకానికి వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులని అన్ని విధాల ఇబ్బందులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. అకాల వర్షాలు, ఈదురు గాలులతో ఒక వైపు చేతికొచ్చిన పంట నష్టం వాటిల్లితే, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేసి, ఈ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. పంట నాణ్యతను పక్కనపెట్టి అన్ని రకాల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు,రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్‌కు కళాశాలలో ఘనంగా నివాళులు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ప్రొఫెసర్ డా. శ్రీధర్ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడంతో కళాశాలలో విషాద వాతావరణం నెలకొంది. ఆయన మృతికి సంతాపంగా మెడికల్ కళాశాలలో సోమవారం సంతాప సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, జూనియర్ డాక్టర్లు డా. శ్రీధర్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. సుబోధ్ మాట్లాడుతూ.... ఆయన వైద్య రంగంలో చేసిన సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. విద్యార్థులకు మంచి మార్గదర్శకుడిగా ఉండి వైద్య సేవల్లో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల మౌనం పాటించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.




# మాజీ మావోయిస్టులకు ప్రభుత్వం భరోసా

## లొంగిపోయిన సభ్యులకు ఇళ్ల స్థలాల పంపిణీ

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
గతంలో మావోయిస్టు కార్యకలాపాలకు దూరమై జనజీవన స్రవంతిలో కలిసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం పునరావాస చర్యలను మరింత వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలో లొంగిపోయిన మాజీ సీపీఐ మావోయిస్టు సభ్యులకు ఇళ్ల స్థలాలను రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ఆదిలాబాద్ పట్టణంలోని పిట్టలవాడలో పంపిణీ చేశారు. బోథ్ దళానికి చెందిన కొమరం సుశీల ఏ రూపక్క, కుంటాల/బోథ్ దళాలకు చెందిన కుమరం సక్కుబాయి ఏ వసంతక్కలకు ఈ లబ్ధి కల్పించారు. గతంలో లొంగిపోయిన వీరికి ప్రభుత్వం ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు అందించగా, ఇప్పుడు ఇళ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా స్థిర జీవితం వైపు అడుగులు వేయించే ప్రయత్నం చేస్తోంది. సమాజంలో తిరిగి స్థిరపడేందుకు అవసరమైన సహాయం అందిస్తూ ప్రభుత్వం వారికి కొత్త జీవన మార్గాన్ని చూపిస్తోంది.

**పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండ..**
అదేవిధంగా ఆలంపల్లి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటోంది. 1987లో కడెం మండలం ఆలంపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో పలువురు పోలీసులు వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో మృతి చెందిన పీసీ జె.ముకుందరావు భార్య విమలకు మావల మండలం దుబ్బగూడా గ్రామంలో ఇంటి స్థలం పట్టా పాస్‌బుక్‌ను అందజేశారు. పోలీసుల త్యాగాలను గుర్తిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పించడం ప్రభుత్వ కర్తవ్యమని అధికారులు తెలిపారు. ఇక కారుణ్య నియామకాల కింద విధుల్లో ఉండగా.. మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఆర్థిక సాయం, ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఆర్. దిగంబర్ కుటుంబానికి ఎస్‌బీఐ శాలరీ ప్యాకేజీ కింద రూ.10 లక్షలు అందించగా, పి. శివాజీ కుమారుడు పృధ్వికి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇచ్చారు. అలాగే హెచ్‌సీ రమణ రెడ్డి కుటుంబ సభ్యుడికి కూడా అదే విధంగా ఉద్యోగం కల్పించారు. ప్రభుత్వం ఒకవైపు లొంగిపోయిన మాజీ మావోయిస్టుల పునరావాసానికి, మరోవైపు విధుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు కుటుంబాల సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు పేర్కొన్నారు.

**మాజీ నక్సలైట్లకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తాం..**
హింస మార్గాన్ని విడిచిపెట్టి సమాజంలో కలిసిన మాజీ నక్సలైట్ సభ్యులు సాధారణ జీవితం గడపడం సంతోషకరమని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. గృహ స్థలాలు, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సహాయం, విద్యా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అవసరమైన వైద్య సదుపాయాలను కూడా పూర్తిగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ నక్సలైట్ సభ్యులు ప్రభుత్వ సహకారంతో ప్రస్తుతం స్థిర జీవితం గడుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి అండ్ ఎల్ ఐజి గజరావ్ భూపాల్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీలు సురేందర్ రావు, మౌనిక, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఐపీఎస్ రాహుల్ కాంత్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేదరి వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

## రాష్ట్ర నాయకులు ఫైల్లా ఆశయ్య డిమాండ్



జన్నారం, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)
జన్నారం మండలంలోని మేదరి వృత్తిదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని తెలంగాణ రాష్ట్ర చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు ఫైళ్ళ ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలో మేదరి వృత్తిదారుల సమస్యలు--పరిష్కారాలు అంశంపై నిర్వహించిన జనరల్ బాడీ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మేదరి వృత్తిదారులు రెక్కడితేగానీ డొక్కా నిండని పరిస్థితుల్లో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తట్టలు, బుట్టలు, అంచెలు, గుల్లలు,చాట్లు మొంటేలు, బుట్టి గుల్లలు వంటి ఇంటి అవసరాల వస్తువుల తయారీలో జన్నారం ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ వస్తువులను తయారు చేసి మార్కెట్‌లో అమ్ముకుని వచ్చిన ఆదాయంతోనే అనేక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. అలాంటి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని, వారి వృత్తికి తగిన విధంగా సహాయం అందించాలని కోరారు. ఇటీవల అడవుల నుంచి వెదురును తెచ్చుకోవడంపై ఫారెస్ట్ అధికారులు ఆంక్షలు విధిస్తూ అక్రమ కేసులు పెడతామని బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వెదురు తెచ్చుకుని బుట్టలు, తట్టలు వంటి వస్తువులు తయారు చేసే వృత్తిదారులకు వెదురుపై హక్కులు కల్పిస్తూ ప్రభుత్వాలు అనేక జీ.ఓలు జారీ చేసినప్పటికీ వాటి అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. వృత్తిదారుల పొట్టకొట్టే చర్యలను అధికారులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు బీసీ కామారెడ్డి డిక్లరేషన్‌లో మేదరి వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వృత్తి ఆధునికరణకు  ఉపాధి అవకాశాలకు తగిన విధంగా ప్రోత్సాహం కల్పించాలని కోరారు. మేదరులకు వెదురు పెంచుకోవడానికి 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని కేటాయించాలని, అడవుల్లోని వెదురును తెచ్చుకోవడంపై ఉన్న ఆంక్షలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కనికరపు అశోక్ మాట్లాడుతూ, 50 ఏళ్లు పైబడిన మేదరి వృత్తిదారులకు ప్రత్యేక పెన్షన్ మంజూరు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జన్నారం మండల మేదరి వృత్తిదారుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా పోతు సురేష్, కోశాధికారిగా పర్ల శంకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మేదరి వృత్తిదారులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలంతా ట్రాఫిక్ నియమాలపై

# అవగాహన పెంచుకోవాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)
ప్రజలు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం సాయంత్రం సారంగాపూర్ మండలం ధని గ్రామంలో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసి, అరైవ్ లైవ్ కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాల్గొన్నారు. వీరికి గ్రామస్థులు పూల మొక్కలు అందించి, స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజల్లో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని ఉద్దేశ్యంతో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసి, అరైవ్ లైవ్   వారోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలలో ఎంతో మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించుకోవచ్చు అని అన్నారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణకు, గ్రామ రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కమిటీ ద్వారా గ్రామంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించేలా చొరవ చూపాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పకడ్బందీగా పాటించడం వల్లనే వాహనదారులు తిరిగి ఇండ్లకు సురక్షితంగా చేరుకోగలుగుతారని వివరించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇప్పటికే పారిశుధ్య పనులు పూర్తిచేసుకుని, ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించుకున్నామని అన్నారు. గ్రామంలో బ్రిడ్జి సమస్య ఉందని గ్రామస్తులు కలెక్టర్ దృష్టిని తీసుకురాగా, స్పందించిన కలెక్టర్, బ్రిడ్జి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.  ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, ప్రజలంతా రోడ్డు భద్రత నియమాలు బాధ్యతగా పాటించాలని అన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నిర్మూలించగలుగుతామని చెప్పారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

నిర్మల్, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)
బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావుకు నిర్మల్ మున్సిపల్ నూతన కౌన్సిల్ సభ్యులు సోమవారం సన్మానం చేశారు. ఆయనతోపాటు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఎంపీ నాగేష్ కు సన్మానం చేశారు నిర్మల్ మున్సిపాలిటీలో ప్రజల పక్షాన బిజెపి కౌన్సిలర్లు నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి. పార్టీ నాయకులు సత్యనారాయణ గౌడ్, అయ్యన్న గారి భూమయ్య చిన్నారెడ్డి చంద్రకాంత్, తదితరులు ఉన్నారు.

## పంట కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు

బేల, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)
శనగ పంట కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ అన్నదాతలు రోడెక్కారు. మార్కెట్‌కు పంటను తీసుకువచ్చి రోజుల తరబడి పడిగాపులుకాస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని బేలలో రైతులు ఆందోళన బాట పట్టారు. శనగ పంట కొనుగోళ్లు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రైతులు జాతీయ రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు.

## చట్ట సభల్లో ప్రవాస భారతీయులకు

# నామినేటెడ్ పోస్టులు కల్పించాలి

### ఎరుకల రాజుగౌడ్ చిట్ చాట్

జన్నారం, ఏప్రిల్ 13 (ప్రభాత సమాచారం)
ప్రవాస భారతీయుల విశ్లేషకులు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి యూఏఈ దుబాయ్ శాఖ అధ్యక్షులు ఎరుకల రాజుగౌడ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్ కమిటీ వైస్ చైర్మన్ మంద భీం రెడ్డితో  రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పాలసీతో కూడిన గల్ఫ్ బోర్డ్ అధ్యయనంలో భాగంగా మాట్లాడుతూ ప్రవాస భారతీయులు తమ ప్రతి రక్తపు చుక్కను చెమటగా మార్చి రిమిటెన్స్ రూపంలో దేశానికి పంపిస్తున్నారు - ఇది ఇండియన్ ఫారెక్స్ ను దేశ ఆర్థిక అసమానతలను కాపాడుకోవడం కోసం ఎంతో ఉపయోగపడుతుంది , చరిత్ర పుటలు తింపి చూస్తే వారి ఘనత దేశానికి ఎంత అవసరమో చెబుతుంది అలాంటి వారికి చట్టసభల్లో నామినేటెడ్ పదవులు ఇవ్వాలనే ఆలోచనలు ప్రభుత్వాలు చెయ్యాలి అన్నారు  అలాగే ప్రస్తుతం రాజ్యసభకు కళ, సాహిత్యం, సామాజిక సేవ శాస్త్రం వంటి రంగాల్లో ప్రతిభ కనబర్చిన వ్యక్తులను నామినేట్ చేసే అవకాశం ఉంది. ఇదే తరహాలో "ప్రవాస భారతీయుల ప్రాతినిధ్యం" కోసం వారి సంక్షేమం కోసం ఒక ప్రత్యేక బడ్జెట్ తో పాటు మండల స్థాయినుండి రాజ్యసభ వరకూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నామినేటడ్ కోటా వారికోసం ఏర్పాటు చేస్తే వారికి దేశంలో ప్రత్యక్ష రాజకీయ భాగస్వామ్యం లభిస్తుంది అన్నారు వారి సమస్యలు అయినటువంటి (వీసా, పెట్టుబడులు, డబుల్ టాక్సేషన్, ప్రాపర్టీ వివాదాలు , వారి సమస్యలు వాటి ప్రత్యామ్నాయం) వంటివి చట్టసభల్లో ప్రతిధ్వనిస్తాయి భారత్ మరియు వారి ఇతర దేశాల మధ్య ఆర్థిక సాంస్కృతిక వారధిగా వారు పనిచేయగలరు ఇది దేశ రాష్ట ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంద



న్నారు  ఇది రిజర్వేషన్ గా చూడకుండా వారి ప్రతిభకు శ్రమకు ఒక గౌరవంగా చూడాలని అన్నారు అయితే ఇందుకు రాజ్యాంగ సవరణ లేదా ప్రత్యేక చట్టం అవసరం ప్రవాసులకు ఓటుహక్కు (నేటి ఎన్నికల్లో లేదు) లేదా నేరుగా పోటీచేసే అవకాశం కంటే నామినేటెడ్ పదవులు మరింత ఆచరణకు సాధ్యం అనీ ప్రవాస భారతీయుల విశ్లేషకులు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి  ఎరుకల రాజుగౌడ్ మంద భీం రెడ్డి తో విశ్లేషించడం జరిగిందని అన్నారు దీనికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ అడ్వైసర్ కమిటీ వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళుతామని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు అలగే ఇట్టి విషయాన్ని భారత ప్రభుత్వ ప్రతినిధులతో కూడా చర్చల్లో ఉన్నామని వారి  స్పందన ఏవిధంగా ఉంటుందో పత్రిక మధ్యమం ద్వారా ౧+ఔఔజ ఆధ్వర్యంలో త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు.